

**మధుమేహానికి శాశ్వత పరిష్కారం!**


క్లోమాన్ని పునరుద్ధరించే విధానం ఆవిష్కరణ

› 7

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



**హర్యానా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో నోట్ల కట్టలు తూటాల మూటలు**

› 7

శనివారం SATURDAY 6.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 192 ‖ వెల (Price) రూ.6.50 | దశమి

శనివారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 5-56. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: దశమి రాత్రి 12-41 వరకు. నక్షత్రం: స్వాతి రాత్రి 9-24 వరకు. వర్జ్యం: రాత్రి 3-10 నుంచి తెల్లవారుజామున 4-49 వరకు. రాహుకాలం: ఉదయం 9-35 నుంచి ఉదయం 10-58 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-48 నుంచి ఉదయం 7-33 వరకు. అమృతకాలం: పగలు 12-00 నుంచి పగలు 1-43 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

# పథకాల రద్దుపై రణం

**ప్రభుత్వ తీరుపై బీఆర్‌ఎస్ ఫైర్**

- పెట్టుబడి సాయం ఏమాయె? ఏమిటీ మోసం?
- 9 లోపే వేస్తామని.. మాటతప్పారేం? : నిరంజన్‌రెడ్డి
- హామీల సంగతి వదిలేసి మాపై నిందలా?: రంజిత్‌రెడ్డి
- ఓటర్లను మోసం చేసిన కాంగ్రెస్: మధుసూదనాచారి
- కార్యదక్షత చూపాల్సిన సమయమిది: పోచారం
- కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం: కడియం
- అధికార యావతోనే కాంగ్రెస్ హామీలు: జగదీశ్‌రెడ్డి

- సంక్షేమ పథకాల ఎత్తివేతకు కాంగ్రెస్ కుట్ర
- ఆ కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలి
- గృహలక్ష్మి, దళితబంధు, గొర్రెల పంపిణీ లబ్ధిదారుల పక్షాన సర్కారుపై ఒత్తిడితెద్దాం
- రద్దుపై నిరసన కార్యక్రమాలు చేపడదాం
- బలహీనవర్గాలకు రాష్ట్ర సర్కారు ద్రోహం
- టెలికాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యేలు, బీఆర్‌ఎస్ నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం



హైదరాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ సర్కారు ప్రారంభించిన అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ అక్కసుతో రద్దు చేస్తున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. పదేండ్లలో లక్షల మందికి ఉపయోగపడి, వారి జీవితాల్లో మార్పు తెచ్చిన కార్యక్రమాలను సైతం రాజకీయ దురుద్దేశంతో పక్కన పెడుతున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు పురోగమించాలనే లక్ష్యంతో కేసీఆర్ సర్కారు తెచ్చిన పథకాలను రాజకీయకోణంలో ఆలోచించి రద్దు చేయటం దారుణమని అన్నారు. శనివారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలతో › 2వ పేజీలో

# ఆటో డ్రైవర్ ఆత్మహత్య

- కుటుంబాన్ని పోషించలేకపోతున్నాననే మనస్తాపం
- ఇంట్లోనే ఉరేసుకొని డ్రైవర్ సతీశ్‌గౌడ్ బలవన్మరణం
- హైదరాబాద్‌లోని సోమాజిగూడ బీఎస్ మక్తాలో విషాదం
- 'ఫ్రీ బస్సు'తో పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబం



ఖైరతాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): ఉచిత బస్సు ప్రయాణంతో గిరాకీ లేక.. కుటుంబాన్ని పోషించుకోలేక మనస్తాపానికి గురైన ఓ ఆటోడ్రైవర్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇన్నాళ్లూ చేసిన వృత్తిని వదిలేసి కొత్త ఉద్యోగంలోకి చేరితే నెట్టుకొస్తానా? పెండ్లి అవుతుందా? అని లోలోన కుమిలిపోయిన అతడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ విషాద ఘటన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో చోటుచేసుకొన్నది. పంజాగుట్ట పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. సోమాజిగూడలోని బీఎస్ మక్తాలో పీ సతీశ్‌గౌడ్ (35) 15 ఏండ్లుగా ఆటో నడుపుతున్నాడు. ఓ కిరాయి ఇల్లు తీసుకొని తల్లి సరోజ, సోదరులు వెంకటేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్‌తో ఉంటున్నాడు. ఇన్నాళ్లూ ఆటో నడుపుకొంటూ కుటుంబాన్ని పోషించుకున్నాడు. కాంగ్రెస్ సర్కారు తీసుకొచ్చిన మహిళలకు ఉచిత బస్సు స్కీంతో ఆటోలకు గిరాకీ తగ్గిపోయింది. దీంతో సతీశ్‌గౌడ్ ఇలా అయితే తనకు పెండ్లి ఎలా అవుతుందని, కుటుంబాన్ని ఎలా పోషించాలని మనస్తాపం చెందాడు. తన కుటుంబానికి తిండిపెడుతున్న ఆటోను అమ్మేసి, వేరే › 2వ పేజీలో



బాలానగర్ దుర్ఘటనకు కారణమైన వాహనాన్ని తగులబెట్టిన స్థానికులు

# హైవేపై బీభత్సం

- బైక్, పాదచారులను ఢీకొట్టిన డీసీఎం వ్యాన్
- ముగ్గురు పిల్లలు సహా ఐదుగురి దుర్మరణం
- పాలమూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఘటనపై భగ్గుమన్న స్థానికులు.. డీసీఎంకు నిప్పు
- పోలీసుల నిర్లక్ష్యంతోనే యాక్సిడెంట్ అని ఆగ్రహం
- జడ్చర్ల రూరల్ సీఐ, ఎస్సైలు, పోలీసులపై దాడి
- హైవేపై బైఠాయింపు.. స్తంభించిన రాకపోకలు

మహబూబ్‌నగర్, జనవరి 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/జడ్చర్ల/బాలానగర్: మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద హైదరాబాద్ - నాగ్‌పూర్ హైవేపై డీసీఎం వాహనం బీభత్సం సృష్టించింది. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో ఐదుగురు దుర్మరణం చెందారు. డీసీఎం వాహనం వేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న వారిపైకి › 2వ పేజీలో



## మొహల్లా క్లినిక్‌లపై సీబీఐ

- దర్యాప్తునకు ఆదేశించిన కేంద్రం
- నకిలీ పరీక్షలు, నాసిరకం మందులు సరఫరా చేసినట్టు ఆరోపణలు › 7
- ఢిల్లీ ఆరోగ్య వ్యవస్థను ధ్వంసం చేసేందుకు కేంద్రం కుట్ర: ఆప్



## బ్రేక్‌ఫాస్ట్ స్కీం.. ఇక దేశమంతా

- జాతీయస్థాయిలో అమలుకు కేసీఆర్ మరో పథకం
- విద్యార్థుల ఉపాహార పథకానికి కేంద్రం యోచన › 3
- ఏటా 4 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా
- రాష్ట్రంలో 1-10 తరగతులకు విజయవంతంగా అమలు

# స్వచ్ఛ పురస్కారాల్లో తెలంగాణకు నాలుగు

- రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ్ జాతీయ పురస్కారాలు
- పారిశుద్ధ్య నిర్వహణలో ముందు నిలిచిన జీహెచ్‌ఎంసీ
- దక్షిణాది విభాగంలో 3 మున్సిపాలిటీలకు అవార్డులు
- ఆదర్శంగా సిద్దిపేట, గుండ్లపోచంపల్లి, నిజాంపేట

జాతీయస్థాయిలో తెలంగాణ మరోసారి సత్తాచాటింది. ఈ ఏడాది నాలుగు స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలను దక్కించుకున్నది. చెత్తనిర్వహణ, పారిశుద్ధ్య సేవల్లో ప్రధాన నగరాల్లో జీహెచ్‌ఎంసీ ముందు వరుసలో నిలిచింది. సిద్దిపేట, గుండ్లపోచంపల్లి, నిజాంపేట మున్సిపాలిటీలు అవార్డులను దక్కించుకున్నాయి. › 3



## తెలంగాణ ఇల్లిల్లూ భగీరథ నీళ్లు!



- ప్రతి ఇంటికీ శుద్ధిచేసిన నల్లా నీరు
- 53లక్షల కుటుంబాలకు శుద్ధజలం
- అధికారికంగా వెల్లడించిన కేంద్రం
- పైసా విదల్చని మోదీ సర్కారు
- అయినా 'మిషన్ భగీరథ' పూర్తి
- ఇదీ కేసీఆర్ సర్కారు ఘనత › 3

## దేశంలోనే ఉత్తమ ఠాణా రాజేంద్రనగర్

అమిత్‌షా చేతుల మీదుగా అవార్డు › 3

# హైకోర్టు బుద్వేల్‌కు



- 100 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- వ్యవసాయవర్సిటీ భూములు న్యాయశాఖకు
- **ప్రభుత్వ నిర్ణయంపై పర్యావరణవేత్తల ఆందోళన**
- ఆగ్రోఫారెస్ట్రీ, బయోడైవర్సిటీ పార్కులు ధ్వంసం!
- అమూల్యమైన వృక్ష, జీవజాతులు కనుమరుగు
- రైతుల మేలు కోసం జరిగే పరిశోధనలకు విఘాతం


హైదరాబాద్/సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 5 (నమస్తే తెలంగాణ): హైకోర్టు భవనాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లోని 100 ఎకరాల స్థలం కేటాయించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎస్‌ఏయూ), శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం (ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ)కు చెందిన ప్రేమావతిపేట, బుద్వేల్ గ్రామాల పరిధిలోని భూములను కేటాయిస్తూ వ్యవసాయ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ భూములను న్యాయశాఖకు బదిలీ చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నది. రాజేంద్రనగర్‌లో 100 ఎకరాల్లో హైకోర్టుకు నూతన భవనం నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి › 10వ పేజీలో



శుక్రవారం ఢిల్లీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి జ్ఞాపిక అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్

## సీఎం ఢిల్లీ టూర్ నెలలో ఐదుసార్లు!

- డిసెంబర్ 6, 8, 19, 26, జనవరి 4 తేదీల్లో..
- ఎక్కువసార్లు ప్రత్యేక విమానంలోనే రాకపోకలు
- వేర్వేరు అంశాలపై ఢిల్లీ పెద్దలను కలిసిన రేవంత్
- హస్తినలో తాజా పర్యటన తర్వాత శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి › 10




## ధరణి ఉంటదా? ఉండదా?

- కొనసాగిస్తారో లేదో నాలుగు వారాల్లో తెలియజేయాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

› 10

